దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

ఎదులాపురం, ఏప్రిల్ 16 : మే 20వ తేదీన చేపట్టే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ పిలుపునిచ్చారు. ఆదిలాబాద్‌లోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఐక్య కార్మిక సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడానికి ఈ నెల 22వ తేదీన ఆదిలాబాద్‌లోని బజరంగ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న సభకు జిల్లాలోని కార్మిక వర్గం, రైతులు, కూలీలు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్రా దేవేందర్ ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్‌నారాయణ, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నేళ్ళ స్వామి, నాయకులు ఆశన్న, గంగారాం, సక్కు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

పత్రాలు పరిశీలిస్తున్న ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్

ఎదులాపురం, ఏప్రిల్ 16 : ప్రైవేట్ దవాఖానలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తూ నిర్వహణ కొనసాగించాలని డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్‌లోని క్రోమ్, అభయ నర్సింగ్ హోమ్ దవాఖానలను తనిఖీ చేశారు. దవాఖానల్లో అగ్నిమాపక పరికరాల పని తీరును పరిశీలించారు. అలాగే దవాఖానలకు సంబంధించిన పత్రాలతో పాటు వైద్యుల సర్టిఫికెట్లను పరిశీలించారు. స్కానింగ్ సెంటర్లను పర్యవేక్షించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట తనిఖీ బందం సభ్యులు, డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన, రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గైనకాలజిస్ట్ డాక్టర్ క్రాంతి, మిషన్ కోఆర్డినేటర్ యశోద, కార్యాలయ సిబ్బంది రాంప్రసాద్ ఉన్నారు.

దరఖాస్తుల గడువు పొడిగింపు

ఎదులాపురం, ఏప్రిల్ 16 : అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ఆన్‌లైన్ దరఖాస్తు నమోదుకు ఈ నెల 25వ తేదీ వరకు గడువు పొడిగించామని జిల్లా ఉపాధి కల్పన అధికారి కే మిల్కా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఆర్మీ రిక్రూట్‌మెంట్ 2025-26 సంవత్సరానికి అగ్నిపథ్ పథకం కింద అగ్నివీర్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ గడువును అధికారికంగా పొడిగించామని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 25వ తేదీలోగా WWW.joinindianarmy.ac.in వైబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పశువులకు టీకాలు వేయించాలి

ఇచ్చోడ, ఏప్రిల్ 16: రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ గోవింద నాయక్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని ఆయా గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో పశు సహాయకురాలు సంధ్య, సిబ్బంది చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల రీ వెరిఫికేషన్ చేయాలి

దస్తురాబాద్, ఏప్రిల్ 16 : గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల రీ వెరిఫికేషన్ చేయాలని అధికారులను నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. నిర్మల్ జిల్లా దస్తురాబాద్‌లోని తహసీల్ కార్యాలయంలో బుధవారం మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాత్‌రూమ్స్, మరుగుదొడ్లు లేని అంగన్‌వాడీ కేంద్రాలకు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్, ఏపీఎం గంగాధర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సిలిండర్లను దొంగతనానికి యత్నించిన దొంగ అరెస్ట్

ఎదులాపురం, ఏప్రిల్ 16: ఆదిలాబాద్‌లోని క్రాంతి నగర్‌లో ఓ ప్రదేశం వద్ద గ్యాస్ సిలిండర్లను ఉంచి అక్కడి నుంచి కాలనీలో డెలివరీ చేస్తారు. వాహనంలో ఉంచిన వంటగ్యాస్ సిలిండర్‌ను అదే కాలనీకి చెందిన పాత నేరస్తుడు నర్వాడే గంగాధర్ సిలిండర్లను దొంగతనానికి యత్నించిన క్రమంలో గ్యాస్ డెలివరీ బాయ్ అతడిని పట్టుకొని పోలీసులకు అప్పగించాడు. అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు టూ టౌన్ సీఐ కరుణాకర్ రావ్ తెలిపారు.

ఆత్మహత్యకు కారణమైన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

ఉట్నూర్, ఏప్రిల్ 16: ఇటీవల మంచిర్యాల జిల్లా హాజీపూర్‌లో యువతి ఆత్మహత్యకు కారణమైన గర్షకుర్తి సాయిని కఠినంగా శిక్షించాలని ఉట్నూర్ నాయిబ్రాహ్మణ సంఘం డివిజన్ అధ్యక్షుడు గర్షకుర్తి వెంకటేశ్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లోని హనుమాన్ ఆలయ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా గొల్లపల్లికి చెందిన గర్షకుర్తి సాయి వివాహం చేసుకున్న వారం రోజులకే అదనపు కట్నం కోసం వేధించడంతో యువతి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందన్నారు. అటువంటి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయిబ్రాహ్మణులు పాల్గొన్నారు.

హాల్ టికెట్లు పంపిణీకి సిద్ధం

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 16: ఈ నెల 20వ తేదీ నుంచి జరుగనున్న సార్వత్రిక పదో, ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్లను ఆయా అధ్యయన కేంద్రాలకు అందజేసినట్లు ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ మూడారపు పరమేశ్వర్ తెలిపారు. ఈ పరీక్షలు ప్రతి రోజూ ఉదయం 9 నుంచి 12 గంటల వరకు మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ నెల 26 నుంచి మే 3 వరకు జరిగే ప్రాక్టికల్ పరీక్షకు హాల్‌టికెట్లు డీఈవో కార్యాలయంలో సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. కోఆర్డినేటర్లు వాటిని తీసుకెళ్లాలని సూచించారు.

ఆస్ట్రానామికల్ ల్యాబ్‌పై ఓరియంటేషన్ శిక్షణ

సోన్, ఏప్రిల్ 16: నిర్మల్ జిల్లా సోన్‌లోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ఆస్ట్రానామికల్ ల్యాబ్‌పై ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో నాలుగు ఉన్నత పాఠశాలల ఫిజికల్ సైన్స్, సోషల్ స్టడీస్, బయోసైన్స్ ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థి స్థాయి నుంచే అంతరిక్ష ఖగోళ వస్తువుల గురించి అవగాహన, టెలిస్కోప్ పని చేసే విధానం, పాఠ్య పుస్తకాల్లో వచ్చే పాఠాల్లోని ప్రయోగాలను చేసి చూడడానికి శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించడం, అవగాహనపర్చుకోవడానికి ఈ ఆస్ట్రానామికల్ ల్యాబ్స్ ఎంతో ఉపయోగపడుతాయని ఢిల్లీ పరిశీలకులు దయానిధి, రిసోర్స్ పర్సన్స్ ఆర్ఎస్ మిశ్రా, నిషిత్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆరాధన, డీఎస్‌వో వినోద్, వందన, పూర్ణచందర్, భీమేశ్, రాజగోపాల్, సుధాకర్, సాయిరాం, వివిధ పాఠశాలల నుంచి వచ్చిన సబ్జెక్టు టీచర్లు పాల్గొన్నారు.

మూగజీవాల దాహార్తి తీర్చేందుకు చర్యలు

వస్పల్లి బీట్‌లో సహజ సిద్ధంగా ఏర్పాటు చేసిన కుంటలో దాహార్తి తీర్చుకుంటున్న దుప్పిలు

పెంబి, ఏప్రిల్ 16 : నిర్మల్ జిల్లా పెంబి అటవీ రేంజ్ ప్రాంతంలో మూగ జీవాల దాహార్తి తీర్చడానికి అటవీ శాఖ అధికారులు తగిన చర్యలు చేపడుతున్నారు. వస్పల్లి బీట్‌లో సహజ సిద్ధంగా నీటి కుంటను ఏర్పాటు చేశారు. సోలార్ పంపుసెట్లను అమర్చి కుంటలో నీటిని నింపుతున్నారు. ఈ నీటి కుంటల వద్దకు వన్యప్రాణులు చేరుకుని దాహార్తిని తీర్చుకుంటున్నాయి. వేసవిలో వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వస్పల్లి ఎఫ్‌బీవో కిరణ్ తెలిపారు.

సమస్యలపై దృష్టి సారించాలి

నార్నూర్ ,ఏప్రిల్ 16 : గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా చూడాలని మండల పంచాయతీ అధికారి సాయిప్రసాద్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య పనులు నిత్యం జరిగేలా చూడాలన్నారు. పల్లెప్రకృతి వనంలో మొక్కలు ఎండిపోకుండా నీళ్లు పట్టాలన్నారు. సెగ్రిగేషన్ షెడ్డులో సేంద్రియ ఎరువు తయారిపై దృష్టి పెట్టాలన్నారు. నీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. నర్సరీల్లో లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలన్నారు. ఈజీఎస్ ద్వారా కూలీలకు పనులు కల్పించాలన్నారు. సమావేశంలో ఈజీఎస్ ఏపీవో రాథోడ్ సురేందర్, పంచాయతీ, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన గ్రామాలాభివృద్ధికి కృషి

● బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ● టోక్కిగూడలో ఆలయ ప్రారంభం

తలమడుగు: మాట్లాడుతున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

తలమడుగు, ఏప్రిల్ 16 : గిరిజన గ్రామాలాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని టోక్కిగూడ గ్రామంలో నిర్మించిన ఝరికాన్ మోక్ష పెందూర్, పెర్సపేన్ దా ఆలయాన్ని గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌కు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ తమ మారుమూల గ్రామాన్ని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతటి మారుమూల గిరిజన ప్రాంతాలైన అభివృద్ధి చేసే బాధ్యత తనదన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ నెల 27వ తేదీన ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభకు కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ జనక్ పటేల్, గంగారాం, బీఆర్ఎస్ మండల కన్వీనర్ వెంకటేశ్, నాయకులు కేదారేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కిరణ్, మల్లేశ్, రాంబాయి, పల్లవి పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక మార్గాన్ని అలవర్చుకోవాలి

బోథ్, ఏప్రిల్ 16: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గాన్ని అలవర్చుకోవాలని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని కౌఠ(బీ) గ్రామంలో ఊర పోచమ్మ విగ్రహ జీర్ణోద్ధరణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. పోచమ్మ విగ్రహానికి తనవంతు రూ.51 వేలు విరాళం అందజేశారు. ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వీడీసీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ బీ శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ స్వామి, గంగాధర్, ఎస్ రాంరెడ్డి, బాపురెడ్డి, కోట ప్రభాకర్ రెడ్డి, లస్మన్న, అర్జున్, ఇంద్రకరణ్‌రెడ్డి, పవన్ రెడ్డి, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కుభీర్: నిగ్వలో పరామర్శిస్తున్న డాక్టర్ కిరణ్ కొమైవార్

కుభీర్, ఏప్రిల్ 16: నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని నిగ్వ గ్రామానికి చెందిన అంబదాస్ కూతురు మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులను బుధవారం బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ కిరణ్ కొమైవార్, బీఆర్ఎస్ మండల నాయకుడు, మాజీ ఎంపీటీసీ దొంతుల దేవీదాస్‌తో కలిసి పరామర్శించారు. అనంతరం బన్నెల్లి రాజమణి, విఠల్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు పండరి, బీఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

సోన్, ఏప్రిల్ 16: నిర్మల్ జిల్లా సోన్‌కు చెందిన అష్టపు ప్రేమ్‌సాగర్ దుబాయిలోని పాకిస్థాని చేతిలో హత్యకు గురయ్యాడు. బాధిత కుటుంబ సభ్యులను బుధవారం రాష్ట్ర గల్ఫ్ కార్మిక సంక్షేమ సలహా మండలి చైర్మన్ రిటైర్డు ఐఏఎస్ అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ పరామర్శించారు. ప్రభుత్వం తరపున కుటుంబానికి తగిన న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. సాధ్యమైనంత త్వరగా మృతదేహాన్ని స్వస్థలానికి తెప్పించేలా దుబాయి రాయబార కార్యాలయంతో సంప్రదింపులు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆయన వెంట కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రావు, నరేశ్‌రెడ్డి, స్వదేశీ పరికిపండ్లతో పాటు కృష్ణవేణి, సోన్‌మాజీ సర్పంచ్ వినోద్‌కుమార్ ఉన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలి

ఖానాపూర్, ఏప్రిల్ 16: అగ్ని ప్రమాదాల నివారణకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఖానాపూర్ అగ్నిమాపక కేంద్రాధికారి జావేద్ అలీ సుచించారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోని కుమ్రం భీం చౌరస్తా, డబుల్ బెడ్రూం ఇండ్లలో అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఖదీర్‌ఖాన్, మహేందర్, అనిల్, వెంకటేశ్, సాయిచరణ్, శ్రీకాంత్, కృష్ణ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 16 : ఇంద్రవెల్లి మండలం వాల్గోండా గ్రామ పంచాయతీ పరిధిలోని పోల్లుగూడలో ఓ వివాహ వేడుకకు వెళ్లివస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. 108 సిబ్బంది ఆత్రం అశోక్ తెలిపిన వివరాల ప్రకారం... ఉట్నూర్ మండలంలోని లక్కుగూడ గ్రామానికి చెందిన కొరెంగా రాము, కొరెంగా హేమంత్‌కుమార్‌తో పాటు ఓ యువకుడు కలిసి ద్విచక్ర వాహనంపై పోల్లుగూడ నుంచి తమ సొంత గ్రామమైన లక్కుగూడకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు అదుపు తప్పి పడిపోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం ముగ్గురిని 108లో ఆదిలాబాద్‌లోని రిమ్స్‌కు తరలించారు.

పాఠశాలను సందర్శించిన నిర్మల్ డీఈవో

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 16: నిర్మల్‌లోని వెంకటాపూర్ కాలనీలోని మండల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను బుధవారం డీఈవో రామారావు తనిఖీ చేశారు. పాఠశాల భవనం, పరిసరాలు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలలో హాజరు శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు సుహాసిని, విద్యాశాఖ అధికారులు ప్రవీణ్ ఉన్నారు.

విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే

సోన్, ఏప్రిల్ 16: నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని కడ్తాల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న 5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టా అందజేశామని ప్రధానోపాధ్యాయుడు రమేశ్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో తొడిశెట్టి పరమేశ్వర్ హాజరై విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన ఆదిలాబాద్ డీఈవో

ఇచ్చోడ, ఏప్రిల్ 16 : ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని ధర్మపురి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులపై విష ప్రయోగం జరిగిందనే సమాచారం మేరకు బుధవారం డీఈవో శ్రీనివాస్ రెడ్డి పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని వంట గది, వాటర్ ట్యాంక్, నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడారు. నివేదికను కలెక్టర్, రాష్ట్ర అధికారులకు అందిస్తామని తెలిపారు. ఆయన వెంట సెక్టోరియల్ అధికారి నారాయణ, ఇచ్చోడ ఎంఈవో బిక్కు, ప్రధానోపాధ్యాయులు ప్రతిభ ఉన్నారు.

కుష్ఠు నివారణకు చర్యలు తీసుకోవాలి

నార్నూర్, ఏప్రిల్ 16 : కుష్ఠు వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కుష్ఠ వ్యాధి నివారణ అధికారి సాగర్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లాలోని సైద్‌పూర్, ఝూరి, గాదిగూడ, నార్నూర్, హస్నాపూర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. దవాఖానల్లో కుష్ఠు వ్యాధి అనుమానితులను పరీక్షించారు. బాధితులను గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని వైద్యాధికారులు, సిబ్బందికి సూచించారు. ఆయన వెంట డిప్యూటీ పారా మెడికల్ అధికారులు వామన్‌రావ్, రమేశ్, చౌహాన్ చరణ్‌దాస్, సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు ఉన్నారు.

విద్యాంజలి జీతాలు ఇప్పించాలి

ఉట్నూర్, ఏప్రిల్16: విద్యాంజలి పేరుతో ఉద్యోగాలు ఇచ్చి జీతాలు అడిగితే తింపుతున్నారని సీఐటీయూ మంచిర్యాల జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు. బుధవారం ఉట్నూర్‌లో ఐటీడీఏ డీడీ అంబాజీకి వినతిపత్రం అందజేశారు. ఇక్కడ ఉద్యోగులు స్వాతి, సాయిరాణి, సువర్ణ, శ్యామల, కమల, రాజేశ్వరి, కల్పన, రజిత, ప్రశాంతి, దివ్యశ్రీ, శోభ, స్వరూప, వెంకటమ్మ, మమత, నరేశ్, శ్రీనివాస్, నగేశ్ ఉన్నారు.

దొంగలను పట్టించిన సీసీ కెమెరా

లక్ష్మణచాంద, ఏప్రిల్ 16: ఈ నెల 14వ తేదీన రాత్రి సమయంలో పీచర గ్రామంలోని బస్టాండ్‌లోని దుకాణ సముదాయంలోని మూడు దుకాణాల్లో తాళాలు పగులగొట్టి చొరబడి దుకాణాల్లో ఉన్న సొత్తును దొంగలు కాజేశారు. మరుసటిరోజు బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాని చోరీ జరిగిన ఓ దుకాణంలోని సీసీ కెమెరాను దొంగలు దొంగలించారు. దొంగలు సీసీ కెమెరాను గమనించి దానిని తొలగించడానికి చేసిన ప్రయత్నంలో సీసీ కెమెరాకు ఉన్న మెమొరికార్డు ఊడిపడి దుకాణంలో పడిపోయింది. బుధవారం దుకాణం యజమాని మెమొరికార్డును గమనించి పరిశీలించారు. దాంతో దొంగిలించిన వ్యక్తుల వివరాలు బయటపడ్డాయి. దొంగలించిన వ్యక్తులు మైనర్లు కావడంతో గ్రామస్తులు విస్తుపోయారు. పోలీసులకు సమాచారం అందించి మైనర్లైన దొంగలను పట్టించారు. ఈ విషయమై స్థానిక ఎస్సై మాలిక్ రహమాన్‌ను వివరాలకై ఫోన్‌లో సంప్రదించగా ఆయన స్పందించలేదు. దాంతో పోలీసులు విచారించిన వివరాలు తెలియరాలేదు.

పకడ్బందీగా యూడైస్ సర్వే

బేల, ఏప్రిల్ 16: యూడైస్‌లో నమోదైన సంఖ్య మేరకు విద్యార్థుల, పాఠశాల భౌతిక, వసతులపై డైట్ ఛాత్రోపాధ్యాయులు చేస్తున్న థర్డ్ పార్టీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా బేలలోని అశోక్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో ఛాత్రోపాధ్యాయురాలు వెంకటమ్మ చేస్తున్న సర్వే తీరును ప్లానింగ్ కోఆర్డినేటర్ నారాయణతో కలిసి ఆయన పరిశీలించారు. పాఠశాల రిపోర్టు కార్డులో నమోదైన వివరాల ద్వారా భౌతిక పరిశీలన చేసి ధ్రువీకరించాలని సూచించారు. ఈ నెల 21వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన పాఠశాలల్లో ఈ సర్వే కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అలాగే మండల కేంద్రంలోని కేజీబీవీని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఎస్ఏ-2 పరీక్షలపై ఆరా తీశారు. ఆయన వెంట ఎంఈవో కోల నర్సింహులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రహ్లాద్, ప్రత్యేకాధికారి నవీన, సీఆర్పీ వెంకన్న ఉన్నారు.

బేల: పాఠశాలలో వివరాలు అడిగి తెలుసుకుంటున్న డీఈవో శ్రీనివాస్ రెడ్డి

జైనథ్, ఏప్రిల్ 16: ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లోని జడ్పీ హైస్కూల్లో బుధవారం బీఈడీ విద్యార్థులచే యూడైస్ ఫిజికల్ వెరిఫికేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. క్షేత్రస్థాయిలో విద్యార్థులు నమోదు, హాజరు సంఖ్య, మౌలిక వసతుల వంటి అంశాలను పరిశీలించారు. అనంతరం పాఠశాలను మొదటి సారిగా వచ్చిన డీఈవోను శాలువాతో సన్మానించారు. ఆయన వెంట ఎంఈవో శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం లస్మన్న, డైట్ ట్రైనీ వాణి, ఉపాధ్యాయులు ఉన్నారు.

పాఠశాలలోని సమాచారాన్ని అందించాలి

దస్తురాబాద్, ఏప్రిల్ 16 : నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలంలోని పలు పాఠశాలలో ఛాత్రోపాధ్యాయులు సునీల్, రాజేందర్ సమాచారాన్ని సేకరించారు. మండల కేంద్రంలోని పాఠశాలలో, మండలంలోని పలు పాఠశాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య, పాఠశాలలో మౌలిక సదుపాయాలు, తదితర అంశాలపై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎంఈవో గంగాధర్ మాట్లాడుతూ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఛాత్రోపాధ్యాయులకు సహకరించి, వారు అడిగిన సమాచారాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం కోటవేణు, ఉపాధ్యాయులు, సీఆర్పీ తిరుపతి, ఐఆర్పీలు జగన్, ఉదయ్ పాల్గొన్నారు.

సాగులో సాంకేతిక పద్ధతులు అలవర్చుకోవాలి

ముథోల్, ఏప్రిల్ 16 : రైతులు పంటలలో నూతన సాంకేతిక పద్ధతులు అలవర్చుకోవాలని జగిత్యాల జిల్లా వ్యవసాయ కళాశాలల శాస్త్రవేత్తలు డాక్టర్ బీ సౌజన్య, డాక్టర్ జీ ప్రజ్ఞ అన్నారు. బుధవారం నిర్మల్ జిల్లా ముథోల్‌లోని వ్యవసాయ పరిశోధన స్థానం ఏరువాక కేంద్రంలో రైతు సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముథోల్ పరిశోధన స్థానం కోఆర్డినేటర్, అధిపతి డా. ఈ నర్సయ్య, డాక్టర్ బీ కార్తీక్, డాక్టర్ కే విజయ్ కుమార్ శాస్త్రవేత్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నూతన సాంకేతిక పద్ధతులైన మొక్కజొన్నలో జంటసళ్ల పద్ధతి, అధిక సాంద్రత పత్తి పద్ధతి, వరిలో డ్రమ్స్ సీడర్, సోయా చిక్కుడులో విశాల పట్టి సందర్శించారు. వారి సందేహాలను విద్యార్థుల ద్వారా రైతులు తెలుసుకున్నారు. దీంతో పంటలలోఎదుర్కొంటున్న సమస్యలపై విద్యార్థులు రైతుల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆదర్శ రైతు ధర్మపురి సుదర్శన్, శ్రీ సరస్వతి పాఠశాల ప్రధానాచార్యులు సారథి రాజు పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 16: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో ఈ నెల 20వ తేదీన నిర్వహించే అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని రగల్ జెండా అమరవీరుల ఆశయ సాధన కమిటీ అధ్యక్షుడు తొడసం నాగోరావ్, జిల్లా సార్‌మేడి మెస్రం దుర్గు పిలుపునిచ్చారు. బుధవారం ఇంద్రవెల్లిలోని అమరవీరుల స్తూపం వద్ద పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు మెస్రం చిన్నుపటేల్, గోడం గణేశ్, మెస్రం నాగ్‌నాథ్, ఆత్రం ఆశోక్, పృథ్వీరాజ్, చితారామ్, సుంకట్‌రావ్, నాగోరావ్, దేవ్‌రావ్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్ట్

ఎదులాపురం, ఏప్రిల్ 16: ద్విచక్ర వాహన దొంగను అరెస్ట్ చేసి మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు టూ టౌన్ సీఐ కరుణాకర్ రావ్ తెలిపారు. ఈ నెల 11వ తేదీన సుభాష్‌నగర్‌కు చెందిన మహ్మద్ షాబాద్ చెందిన ద్విచక్ర వాహనం దొంగతనమైంది. 15వ తేదీన ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసిన దర్యాప్తు చేపట్టారు. బుధవారం ఎస్ఐ విష్ణు ప్రకాశ్, నరేశ్, నరేందర్, ప్రవీణ్, సుధాకర్ రెడ్డి. ఆర్ఎస్ రమేశ్, గోపాల్ ఇందిరానగర్ వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. పోలీసులు చూసి పారిపోతున్న క్రమంలో యువకుడిని అ